తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 10 ఆగష్టు 2025

పేజీలు : 8

Follow :



**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ హారిక**

**ఖమ్మం, ఆగష్టు 09 (జనంసాక్షి)**
శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కిరాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు. ప్రతి సంవత్సరం ఈ పవిత్రమైన రాఖీ రోజున సోదరి తన ప్రేమతో రాఖీ కట్టడం మనసుకు అపారమైన ఆనందాన్ని ఇస్తుందని,వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవ లో మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను, మన రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ జీవితం సంతోషాలతో నిండిపోవాలని, వారు ఆర్థికంగా మరింత బలపడాలని మనసారా ప్రార్థిస్తూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు..



**రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి రాఖీ కడుతున్న మంత్రి సీతక్క**

నగరాల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెల్లు అన్నదమ్ముల ఆత్మీయ బంధానికి ప్రతీకగా ఆయన ఈ పండుగను అత్యంత ప్రేమానురాగాలతో జరుపుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఈసారి తమ పుట్టింటికి వెళ్లి రాఖీలను కట్టారు వెళ్లలేని వాళ్ళు సెల్ఫోన్ ద్వారా ఒకరినొకరు అభినందించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఆనందోత్సవాలతో రక్షాబంధన్

వివరాలు 2లో

**ఆలయాల్లో పూజలు వేడుకలు**

**పట్టణాలు పల్లెల్లో పండగ సందడి**

**ఘనంగా రక్షాబంధన్**

## పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను ఫారెస్ట్ అధికారులు లాక్కునే ప్రయత్నం?

✧హైకోర్టు నిబంధనలను పరిగణలోకి తీసుకొని సాగుదారులకు న్యాయం చేయాలి ✧వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**పి.ఏ.పల్లి,ఆగష్టు 09(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన పేదలు సాగు చేస్తున్న సర్వే నెంబర్ 119,120,121,122 లో 30 ఎకరాల భూమి దాదాపు 22 మంది 80 సంవత్సరాలు తాతల,ముత్తాతల నుండి సేద్యం చేస్తున్న సాగుదారులను 2017 సంవత్సరం నుండి ప్రభుత్వం,ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని సాగుదారులు హైకోర్టుకు వెళ్ళారు.దాని విచారణ కొరకు రెవెన్యూ,ఫారెస్ట్ అధికారులు గ్రామపంచాయతీ ఆవరణలో సాగుదారుల సమావేశం ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్న సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అధికారులతో మాట్లాడుతూ తాతల, ముత్తాతల నుండి దాదాపు 80 సంవత్సరాలు రికార్డులు,కాస్తుల కాలం నమోదు చేసుకొని ప్రభుత్వ సహకారంతో బోర్లు,కరెంటు,ఇతర రాయితీలు



పొందుతూ వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్న ప్రభుత్వ భూములను ఫారెస్ట్ భూములుగా మార్పిడి చేసి పేదల భూములను లాక్కునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వారు విమర్శించారు.రెవెన్యూ భూమిని ఫారెస్ట్ భూమిగా మార్చడానికి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యంతరాలు ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలి లేదా స్వాధీనంలో ఉన్న భూమిని సేకరించడానికి రెవెన్యూ యాక్ట్ 1894 చట్టం ప్రకారం నష్టపరిహారం, ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చూడాలని చట్టం చెప్పుతున్నది అని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు.హైకోర్టు నిబంధనలను పరిగణలోకి తీసుకొని సాగుదారులకు న్యాయం చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి దేవరకొండ నియోజకవర్గం నాయకులు వస్కుల కృష్ణయ్య,మాజీ సర్పంచ్ ఆదిరాల నగేష్,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ రామకృష్ణ, పర్వతాలు, ఇద్దయ్య,భూమి సాగుదారులు ముత్యాలు, అంజయ్య,ఇంద్రి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బస్టాండ్‌కు మహర్దశ

### తీరనున్న కోదాడ ప్రజల చిరకాల వాంఛ

**కోదాడ, ఆగస్టు 9 (జనంసాక్షి):**
కోదాడ బస్టాండుకు మహర్దశ పట్టనున్నది. రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి సరిహద్దు పట్టణం కోదాడ. నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. గతంలో బస్టాండును ఆధునీకీకరణ పద్ధతులతో విస్తరణ చేపట్టాలని పలుమార్లు విజ్ఞప్తులు చేశారు.కార్యరూపం దాల్చలేదు! నేడు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో హైటెక్ హంగులతో నూతన బస్టాండ్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. 16.89 కోట్ల రూపాయలను నూతన బస్టాండుకు నిధులు కేటాయించారు. పార్కింగ్, ఏసి వెయిటింగ్ రూమ్, ఫ్రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 15నూతన బస్టాండ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



# ఆనందోత్సవాలతో రక్షాబంధన్



హైదరాబాద్ లోని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నివాసంలో రాఖీ కట్టిన ఆయన సోదరి కట్టా రేణుకశేఖర్ రెడ్డి...



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సోదరి రుక్మిణి



కొండమల్లేపల్లి
అన్నదమ్ముల కోసం ఆత్మీయ రక్షాబంధన్ వేడుకలు



తుంగతుర్తి మండల కేంద్రంతో ..



సూర్యాపేటలో రక్షాబంధన్ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి రాఖీ కడుతున్న మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండీ షాహిన్ బేగం అంజద్ అలీ



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి

గుర్రంపోడు (జనంసాక్షి)



తుంగతుర్తి మండల కేంద్రంతో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో తెలంగాణ ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్,పాలకుర్తి నాగరాజు సోదరి పాలకుర్తి సవిత సోదరులకు శనివారం రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు



సూర్యాపేటలోని సంతోషిమాత దేవాలయంలో రక్షాబంధన్ వేడుకలు





మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డికి రాఖీ కడుతున్న మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండీ షాహిన్ బేగం అంజద్ అలీ



భువనగిరి పట్టణ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ సోదరి కొల్లూరీ సుధారాణి రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ రక్షాబంధన్ కట్టడం జరిగింది.

## రాఖీ రాఖీ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహించాలి

హుజూర్ నగర్, (జనంసాక్షి):
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహి%శీ%చాలని ఈ రాఖీ పండగ రోజు అన్న నుండి వాగ్దానం తీసుకున్న సోదరి. లింగగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు రాలు ఇందిరాల జ్యోతి.





కనగల్‌తో



పెన్ పహాడ్ మండల కేంద్రముతో
తమ్మునికి రాఖీ కడుతున్న అక్కలు ఒగ్గు స్వప్న ,ఆకాంక్ష



## జిల్లా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి, ఆగష్టు 9 (జనంసాక్షి)**

భువనగిరి జిల్లా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు , డి ఆర్ డి ఓ మరియు డిటి డబ్ల్యూ ఓ నాగిరెడ్డి ,ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, రుస్తాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు,గణేష్ నాయక్,సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, రాజు నాయక్, కుతాపి సురేష్, చిరంజీవి,బానోత్ వినోద్ నాయక్, మరియు అధికారులు, హాస్టల్ వార్డెన్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు ఎస్‌హెచ్ఓ ను వెంటనే నియమించాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్

**హుజూర్ నగర్, ఆగస్టు 9 (జనంసాక్షి):**



హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు ఎస్ హెచ్ ఓ లేక లా అండ్ ఆర్డర్ సమస్యలతో పాటు స్టేషన్లో చాలా కేసులు పెండింగ్లో ఉండి చాలామంది సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లేకపోవడం వలన పట్టణంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు పెరిగిపోతున్నాయని అదే విధంగా రాబోయే రోజులలో గ్రామ దేవతల జాతరలైన గంగమ్మ తల్లి జాతర, పట్టణంలో అత్యంత వైభవంగా రెండు రోజులపాటు జరిగేటువంటి ముత్యాలమ్మ తల్లుల జాతరలు గణేశ ఉత్సవాలు ఉన్నందువలన ఈ కార్యక్రమాలకు వేల సంఖ్యలో భక్తులు హాజరవుతారు. కావున వీటికి బందోబస్తు రక్షణ సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఈ విషయంపై స్పందించి పట్టణంలోని పోలీస్ స్టేషన్కు వెంటనే ఎస్సైను నియమించాలని డిమాండ్ చేశారు.

## చేపల వేటకు వెళ్లి మూసివాగులో యువకుడు గల్లంతు

### ఆమనగల్లులో విషాదఛాయలు

**వేములపల్లి,ఆగస్టు,9 (జనంసాక్షి):**



సరదాగా స్నేహితులతో కలిసి చేపలవేటకువెళ్లి ప్రమాదవశాత్తు మూసీ నది ప్రవాహంలో చిక్కుకొని యువకుడు గల్లంతైన ఘటన నల్లగొండ జిల్లా, వేములపల్లి మండలం, ఆమనగల్లు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వేములపల్లి మండలం పరిధి లోని ఆమన గల్లు గ్రామానికి చెందిన మద్దెబోయిన వెంకన్న, పార్వతమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు వీరిలో పెద్ద కుమారుడయిన మద్దెబోయిన రామకృష్ణ స్నేహితులతో కలిసి సాయంత్రం సరదాగా గ్రామ సమీపంలోని మూసివాగులో చేపలవేటకు వెళ్లాడు. మూసి వాగులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు మూసి నీటిలో పడి గల్లంతయ్యాడు. తన వెంట వెళ్ళిన స్నేహితులు రామకృష్ణ ను కాపాడడానికి శతవిధాల ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.మూసీ నది వరద నీటి ప్రవాహంలో రామకృష్ణ కొట్టుకొని పోగా ఆచూకీ కోసం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీలభ్యం కాలేదు. మద్దెబోయిన రామకృష్ణ మూసినీటి ప్రవాహం లో కొట్టుకపోయాడనే విషయం తెలియడంతో ఆమనగల్లు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానానికి శంకుస్థాపన

### కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించిన విద్యార్థి నాయకుడు మాజీ ఎంపీటీసి సిలివేరు విష్ణు

మర్రిగూడ, ఆగస్టు 7( జనం సాక్షి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణి కార్యక్రమం లో భాగంగా మునుగోడు శాసన సభ్యులు రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సందర్భంగా మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో లబ్దిదారుల ఇల్లు నిర్మానానికి శుక్రవారం నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసి సిలివేరు విష్ణు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నడిమింటి శ్రీను, మునుగాల నాగిరెడ్డి, సిరికొండ సత్తయ్య, సిలివేరు రాజు, నడిమింటి రవి, కర్నాటి శివ గౌడ్, నడిమింటి జగదీశ్, కర్నాటి వీరేష్ గౌడ్, సిరికొండ వెంకటయ్య, సిలివేరు బిక్షం, కడారి యాదయ్య, సయ్యేద్ మదార్ సాహెబ్, చెక్క రమేష్, జిల్లా బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యేద్ జహంగీర్, సయ్యేద్ చిన్న మదార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మేకల రాజశేఖర్

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు పిఆర్టియు టీఎస్ నాయకులు

**పెన్ పహాడ్ ఆగస్టు 08 (జనంసాక్షి) :**



హైదరాబాదులోని నారాయణగూడలో శుక్రవారం నిర్వహించిన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి సంయుక్తంగా కలిసి పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మేకల రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాజశేఖర్ మండలంలోని చెట్ల ముకుందాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు, పిఆర్టియుటిఎస్ ఉపాధ్యాయ సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తన వంతు కృషి చేసినందుకు రాజశేఖర్ కు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర పదవిని తనకు అందించినందుకు గాను ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నిక పట్ల సహకరించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణతో పాటు మండల అధ్యక్ష, కార్యదర్శులు సంధ్యాల వినోద్,నల్ల శ్రీను, వివిధ పదవుల్లో ఉన్న పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు కందుకూరి శివ శంకర్, నెమ్మని వెంకటేశ్వర్లు, కొనుగంటి గవాస్కర్ రెడ్డి, మామిడి వెంకటయ్య, యరగాని లింగయ్య, ఎండి జమాల్ షరీఫ్, తన్నీరు ప్రమీల, రాచూరి కృష్ణయ్య, జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు రాజశేఖర్ ఇలాంటి ఉన్నతమైన పదవులు ఇంకా ఎన్నో అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు

**మర్రిగూడ, ఆగస్టు 9( జనంసాక్షి)**









ఘనంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు. శనివారం మర్రిగూడ మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్లు దండేటికార్ అంజయ్య, మాడెం వెంకటయ్య,నున్సవత్ బిచ్యనాయక్,జంగిలి రవి, మాజీ ఎంపీటీసీలు ఎర్పుల శ్రీశైలం, అందుగుల ముత్యాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడాల అల్వాల్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు,సలవోజు బిక్షమాచారి,రాజు నాయక్, పొనుగోటి శేఖర్, పిఏసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య, మండల నాయకులు, రావుల రాములు, ఎలిమినేటి సతీరెడ్డి,సిలువేరు యాదయ్య మారగోని వెంకటయ్య, రవీందర్ రెడ్డి, మాధగోని మహేష్,వల్లపు భాస్కర్,మేతరీ శంకర్,సిర్పంగి శ్రీను,గ్యార వెంకటేష్, బడేటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు..

## వ్యాపారంలో మోసం ఉంటే ఫిర్యాదు చేయండి

### వినియోగదారులకు డిటి “మాచన” సూచన

**మర్రిగూడ, ఆగస్టు 9(జనంసాక్షి)**



వ్యాపారం లో మోసం జరుగుతున్నట్టు వినియోగదా రులు భావించినా.. గ్రహించినా సదరు వ్యాపారుల పై గాని,వ్యాపార సంస్థ పై కానీ ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులు వెనకాడవద్దని వినియోగదారుల వ్యవహారాలు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం నాడు ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మోసం ఏ స్థాయి లో జరిగినా.. జరుగుతుందని గ్రహించినా.. తూకం, పరిమాణం విషయం లో మోసం జరుగుతున్నట్టు భావించినా స్థానిక ఎమర్వో కు లేదా ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేయాలని మాచన రఘునందన్ సూచించారు. పెట్రోల్ బంక్ లు,ధర్మకాంట నిర్వా హకులు, ఎలక్ట్రానిక్ త్రాసుతో వ్యాపారం చేసే వాళ్ళు వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రాకుండా ఎప టికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ హెచ్చరించారు.ప్రతి వ్యాపారికి,వ్యాపార సంస్థ కు వినియోగదారుడే వి ఐ పి అని రఘునందన్ వివరించారు.

# పోరాటాలతోనే అదివాసీల హక్కులకు రక్షణ : ఆదివాసీ నాయకులు

**❑కారేపల్లిలో ఆదివాసీల ర్యాలీ ❑ కారేపల్లి ఘనంగా ఆదివాసీ దినోత్సవం**





**కారేపల్లి, అగష్టు09(జనంసాక్షి) :** పోరాటాలతో తోనే ఆదివాసీలకు హక్కులకు రక్షణ సాధ్యమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, తుడుందెబ్బ జిల్లాఅధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కారేపల్లిలో తుడుందెబ్బ జిల్లా నాయకులు కల్తి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలో ఆదివాసీలు కొమరం భీం విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. అనంతరం సాంప్రదాయ నృత్యాలు, డప్పుల దరువుతో ర్యాలీగా బస్టాండ్ సెంటర్, సినిమాహాల్ సెంటర్ మీదిగా కొమరం భీం సెంటర్‌కు చేరుకుంది. ఈసందర్బంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నేటికి విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి ఆధివాసీలకు అందటం లేదన్నారు. అడవులపై కార్పొరేట్ శక్తుల కన్ను పడిందని, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా ఉందని వాటిని రద్దుచేసి అటవీ సంరక్షణ నియమాలు పేరుతో 2023లో కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్ ను సఅష్టిస్తామంటూ మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసాల రాంబాబు, సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి యదల్లపల్లి శ్రీనివాస్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు, రాజకీయ జేఏసీ అధ్యక్షులు కుర్సం సత్యనారాయణ, హెల్త్ సెంటర్ ఉద్యోగుల సంఘం నాయకురాలు జ్యోతి, తుడుందెబ్బ నాయకులు ఈసం భాస్కర్, వట్టం నాగేశ్వరరావు, పూనెం శివరాం, తాటి రామారావు, తాటి సరోజిని, ,బర్రా స్వామి, పొడుగు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆదివాసీ గిరిజనసంఘం ఆధ్వర్యంలో....**

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఊటవాగు, పాటిమీదిగుంపు గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాలల్లో ఆదివాసీ గిరిజనసంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు వజ్జా రామారావు, దుగ్గి కృష్ణలు పాల్గని మాట్లాడారు. ఈకార్యక్రమాలలో నాయకులు కరపటి సీతారాములు, గంగరాజు సోమయ్య, ముఖేశ్, రవీందర్, చిన్నరామ చంద్రయ్య, ఎట్టి రాములు, వీసం కోటేశ్, బుర్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం చే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**పెన్ పహాడ్ ఆగస్టు 08 (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ కే. నరసింహ ఆదేశాల మేరకు ఎస్సై గోపికృష్ణ సూచనల ప్రకారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పోలీస్ కళాబృందంచే షీ టీమ్స్ , డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పై శుక్రవారం విద్యార్దులకు, ఉపాధ్యాయ బృందానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ఆంగోతు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. ఇంటర్నెట్ ను విద్యా పురోగతి కొరకు సద్వినియోగం చేసుకోవాలని,బ్యాంకుఖాతా, ఎటిఎం కార్డు వివరాలు, ఓటీపీ వివరాలు అపరిచితులకు వెల్లడించకూడదని,మొబైల్ ఫోన్లో వచ్చే బ్లూ లింకులను క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అలాగే వేధింపులపై డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కు వెంటనే సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారిచే చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థులకు మరింత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ ఆసియా జబీన్, కానిస్టేబుల్ వంశీ, హెూంగార్డ్ వెంకటరెడ్డి, కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య , చారి, గురు లింగం, నాగార్జున, కృష్ణ, బోధనా సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు



**కోదాడ, ఆగస్టు 9 (జనంసాక్షి):** వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా నిరంతరం ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని అన్నారు. ఒకవేళ యాజమాన్యం అవకతవకలకు ,అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు ఆ అవకాశాన్ని ఫిర్యాది దార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి . అలా కాకుండా వ్యక్తిగతంగా వారి కుటుంబాలను అంతం చేసే వరకు వెళ్లడం అనేది అత్యంత అనాగరికమైన చర్య అని భావిస్తున్నానన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ గత రెండు రోజులుగా కుటుంబ సమేతంగా ఈ ఆరోపణలకు సమాధానం చెప్పుటకు , అపోహలను నివృత్తి చేయుటకు తన సమయాన్ని కేటాయిస్తూ ఒక ప్రదేశంలో నిరీక్షించడం అనేది సమస్య కు పరిష్కార మార్గాన్ని సూచిస్తున్నది. ఆరోపణలు చేస్తున్నవారు వారు అట్టి అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్నీ ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. ఏ దురుద్దేశం లేకపోతే ఆ సమయంలో మధ్యవర్తులను తీసుకొని వెళ్లి ఆరోపణల లోని నిజాయితీని నిరూపించుకున్నట్లయితే బాగుండేదన్నారు. ఇకనుండి ఆ కళాశాలపై అసంబద్ధమైనటువంటి ఆరోపణలను బహిరం గంగా చేసి తద్వారా ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల బాలికల ఉన్నత విద్యకు భంగం కలగకుండా ఉండేందుకుగాను వారు ప్రయత్నించాలి.




సూర్యాపేటలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

# భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ

**కోదాడ, ఆగస్టు 9 (జనం సాక్షి):** కోదాడ మండల పరిధిలోని మంగలితండా గ్రామంలో భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరు గ్రామస్తులతో కలిసి గ్రామంలోని ఆయా కూటలలో ఏర్పాటుచేసిన తీజ్ పండుగ ఉత్సవాల్లో గ్రామస్తులతో కలిసి పాల్గొని మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో గ్రామంలోని మహిళలు గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. దీంతో ఆయ కోడళ్ళలో మొలకలను ఏర్పాటు చేసుకొని మహిళలు నృత్యాలు చేయడం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో సిగు, పంతుల్య, వాస్తు, శ్రీను, నాగ్య, రూప్ల, దూర్మా, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**పండగ సాయన్న జయంతి జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో**

# స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళి



**భువనగిరి, ఆగష్టు 8(జనంసాక్షి)** పండుగ సాయన్న జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది.ముఖ్య అతిథిలుగా హాజరైన కొలుపుల హరినాద్ ,పెంట నరసింహ మాట్లాడుతూ పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర అని పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు అని,పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడు. కానీ రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టేవాడని,సాయన్న 1840 నుంచి 1900 మధ్య కాలానికి చెందినవాడని,అతని తల్లి సాయమ్మ, తండ్రి అనంతయ్య. అతను తెలంగాణలోని మహబూబ్ నగర్‌కు దగ్గర నవాబ్‌పేట మండలం, మెరుగోనిపల్లె గ్రామానికి చెందినవాడు అని అతను గ్రామీణ క్రీడల్లో ఆరితేరినవాడు అని,20 కేజీల గుండును అవలీలగా ఒక్కచేత్తో లేపే వాడట. ఎద్దులబండిని ఒక్క చేతితో లేపి విసిరేవాడుఅనీ,అతను పేదవర్గాలకు సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందినప్పటికీ ఆధిపత్య వర్గాల వాళ్లు బందిపోటుగా అతనిని చిత్రించారు అని,ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇళ్లపై పడి గోదాములు పగులగొట్టి ధాన్యం బస్తాలు బైటకు తెచ్చి పంచిపెట్టాడు ,సాయన్న సొంతంగా ఆయుధాలు తయారుచేసుకున్నాడు ,ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ట్ ఛైర్మన్ పాశం సంజయ్ బాబు , ఇట్టబోయిన గోపాల్,గొర్రెంకల శివశంకర్,ఎనబోయిన జంగీర్,సాదు విజయ్, ఉడుత భాస్కర్,పిట్టల బాలరాజు,దిద్దికాడి భగత్, కమ్మ వెంకటేష్,కొలుపుల నాగరాజు,శాగంటి నర్సింహ,గుర్రాల మల్లేష్, బీసుకుంట్ల జంగిర్, బోయిని బాలయ్య,కానుక బాల రాజు, తుమ్మల నగేష్,మేడబోయిన సాయి,బూస కిష్టయ్య,సిదేన్కి కోటయ్య,కొలుపుల గణేష్, శ్రీకాంత్, బండి సూరి,బండి మహేష్,సాదు మనోజ్,పెంట నితీష్,ఇట్టబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

## దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో అన్నదానం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవ భక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఖమ్మం నగరంలోని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అధ్యక్షుడు కిషోర్ బాబు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాల్లో మహేష్ బాబు పేరు మీద పూజలు చేసి బాబు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుళ్లను వేడుకున్నారు. అనంతరం మహేష్ బాబు పుట్టినరోజు కేకును కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు – దమయంతి ఆధ్వర్యంలో 3 టౌన్ లో మహిళలకు ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో కిషోర్ బాబు పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సమక్షంలో మహేష్ బాబు జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవాభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9 తారీకు మాకు పండుగ రోజు, ఈరోజు కోసం మేమంతా ఎదురు చూస్తామని జిల్లా వ్యాప్తంగా అభిమానులు అందరు కూడా మహేష్ బాబు పుట్టినరోజుని పండుగ లాగా జరుపుకుంటూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి ప్రధానంగా మా ఘట్టమనేని కుటుంబమే కారణమని అన్నారు. మహేష్ బాబు ఇప్పటివరకు సుమారు 3500 మంది పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించినారని, ఎక్కడ వారి దానగుణం చెప్పుకోవడం జరగలేదని, వారు చేసే దాన ధర్మాల్లో మేము చేసేది చాలా చిన్నదే అయినప్పటికీ వారి బాటలో ప్రయాణిస్తూ ప్రతి




సంవత్సరం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు జరుపుకుంటూ పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మునగాల బాలు, సత్తుపల్లి నుంచి కే వెంకటేశ్వరరావు, ఖమ్మం నగర గౌరవ అధ్యక్షులు నాగర్జునపు బ్రహ్మం, పులిపాటి సంపత్, గౌతమ్, బుర్రి మోహన్ రావు, ఎన్ వెంకన్న, జి సుధాకర్, చింతమల్ల గురుమూర్తి, ఏనుగు బ్రహ్మం, ఊటుకూరి కృష్ణ, వి వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ దొంగల కోటయ్య మృతికి సిపిఎం నేతలను నివాళి

**ఖమ్మం, (జనంసాక్షి):**
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ దొంగల కోటయ్య శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. వారి పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి, పూలదండలు వేసి సిపిఎం నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, బొంతు రాంబాబు, ఖమ్మం నియోజకవర్గ బాధ్యులు జబ్బర్ మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, భూక్యా శ్రీను, సుదర్శన్, బత్తిని ఉపేందర్, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ దొంగల కోటయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా బావాలకి ఆకర్షితులై నాటునుండి చనిపోయే వరకు ఎర్రజెండాను వదలకుండా నిలిచాడని అన్నారు. టేకులపల్లి ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన కామ్రేడ్ కోటయ్య మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. కామ్రేడ్ కోటయ్య కుటుంబం యావత్తు పార్టీలో పనిచేస్తున్నారు అన్నారు. కోటయ్య కుమారుడు దొంగల తిరుపతరావు సిపిఎం ఖానాపురం హవేలీ మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

## శ్రీశ్రీశ్రీ గాయత్రి జ్ఞానపీఠంలో

# శ్రావణ పౌర్ణమి వేడుకలు..

**మణుగూరు, ఆగస్టు 09 (జనంసాక్షి)**
శ్రీశ్రీ శ్రీ అనంత సద్గురు ఆత్మబోధ గాయత్రి జ్ఞానపీఠంలో శ్రావణ పూర్ణిమ గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం గుట్ట మల్లారం లోని ధ్యాన మందిరంలో గాయత్రి ఆలయ వ్యవస్థాపకుడు అక్కినేపల్లి దయానిది వసంతాచార్యులు ప్రత్యేక హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి శ్రావణ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి రాఖీ పౌర్ణమి ఇలా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో విధంగా పిలుస్తారు. అన్నా తమ్ముడు అక్క చెల్లెళ్లకు గుర్తుగా రాఖీ పౌర్ణమి పండుగను జరుపుకుంటారు. శ్రావణ పౌర్ణమి రోజున గురుపూజోత్సవం జరుపుకుంటారు. పెళ్లి లేదా ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజున జంధ్యాలు పాతది వదిలి కొత్తది ధరిస్తారు. ఇవాళ వేద గాయత్రి అమ్మవారి హెూమం అర్చనం సత్సంగం ఆత్మ విచారణ భగవద్గీత భావార్థాలు అంతరార్థాలు సత్సంగాలను భక్తులకు అందించారు. శిష్యులు సిద్ధ సమాధి యోగ గురుజీ నాదెండ్ల ముత్యాలరావు ప్రచార సేవా సమితి నెట్టెం రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కినేపల్లి ప్రదీప్ శాస్త్రి, కళ్యాణ్ శాస్త్రి, ముత్యాలరావు, నెట్టెం రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ ధనుంజయ రామ్





బ్రహ్మచారి వీర బ్రహ్మచారి గౌరీ ప్రసాద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**టేకులపల్లి, ఆగస్టు 9 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బోడు గ్రామంలో, మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడు గ్రామంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ద్విచక్ర వాహనాలతో ఆదివాసి గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి, బోడు ఎస్ఐ లు రాజేందర్, శ్రీకాంత్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ లను ఆదివాసి నాయకులైన తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తీ సత్యనారాయణ,బోడు గ్రామానికి చెందిన దొర కుంజా సాంబయ్య, పటేల్ మాడె లాలయ్య, పెద్దమనిషి పోదెం మల్లయ్య ల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోషాలు, ఎట్టి నరసింహారావు,కుంజ వీరభద్రం, మాడే బాబు, సమ్మయ్య, ఈసాల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పూర్తికాని అంతర్గత రహదారులు

## రహదారి పై కురకపోతున్న వాహనాలు

**కారేపల్లి, అగష్టు09(జనంసాక్షి) :**
మండల కేంద్రమైన కారేపల్లిలో అంతర్గత రహదారులు అసంపూర్తిగా మిగిలిపోవటంతో ఆప్రాంత వాసులకు అవస్థలు తప్పటం లేదు. ఆసంపూర్తి రహదారుల మీద నుండి వాహనాలు వెళ్లితే దానిపై కురకపోతున్నాయి. కారేపల్లి సంత సమీపంలోని గేటుకారేపల్లి రోడ్డు నుండి పాత సోసైటీ కార్యాలయం వరకుపురాతన కాలం నాటి నుండి గ్రామస్తులు అధికంగా వినియోగిస్తుంటారు. ఆ రహదారిని 400 మీటర్లు ఉండగా దానిలో 200 మీటర్లు వరకు అధికారులు సీసీ రోడ్డు వేసి వదిలివేశారు. సింగరేణి ప్రాథమిక పాఠశాల ఎదురుగా సీసీ రోడ్డు కాక పోవటంతో ఆ ప్రాంతంలో బురద మయంగా మారి విద్యార్థులతో పాటు ఆ రహదారి వెంట వెళ్లే వారికి అవస్థలు తప్పటం లేదు. శనివారం ఆ రహదారిమీదిగా దక్షిణ మధ్య రైల్వే ట్రాక్ దిమ్మెల లారీ వెళ్తూ సోసైటీ కార్యాలయం ఎదుట మట్టిలో కురక పోయింది. బయటకు తీయటం కష్టంగా మారటంతో రైల్వే సిబ్బంది లారీ పై నుండి దిమ్మెలను ప్రత్యేక క్రేన్ ద్వారా క్రిందకు ఆన్ లోడు చేసి లారీని బయటకు తీశారు. కారేపల్లి మోడల్ స్కూల్





వెళ్ళు రహదారి సైతం అసంపూర్తిగా 50 మీటర్ల రోడ్డు ఆగిపోయి అవస్థల పాలు చేస్తుంది. ఇప్పటికైనా ఆధికారులు అసంపూర్తిగా మిగిలిగా సీసీ రహదారులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు.

# జవహర్ ఎత్తిపోతల శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## భూమి పూజకు హాజరుకానున్న మంత్రులు

**మధిర, ఆగస్టు 09 జనంసాక్షి:** మధిర నియోజకవర్గ పరిధిలోని మధిర ఎర్రుపాలెం మండలాలకు చెందిన సాగర్ ఆయకట్టు చివరి భూముల రైతుల చిరకాల కోరిక సాకారం కానున్నది. వైరా ఏరుపై వంగవీడు గ్రామం సమీపంలో నూతనంగా రూ 630 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు చేసి జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు ఈనెల 10న ఆదివారం మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయనున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద చివరి భూములుగా ఉన్న నియోజకవర్గ పరిధిలోనిమధిర ఎరుపాలెం మండలాల వ్యవసాయ భూములకు సాగునీటిని అందించేందుకు గాను సంబంధించి రెండవ జోన్లో సాగర్ నీటిని అందించేందుకుగాను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు రూపకల్పన చేశారు. వంగవీడు గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయమన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పలువురు హాజరు కానున్నారు. మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, రైతులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్త కోరారు.



సూర్యాపేటలోని మన అమ్మ హాస్పిటల్ లో..




# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రాఖీ సంబురాలు

**ఖమ్మం, ఆగస్టు 9, (జనంసాక్షి):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రక్షాబంధన్ సంబురాలు శనివారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులలో బాలికలు తమ తరగతి బాలుర ముంజేతికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను పాఠశాలలో ప్రతి తరగతిలో హుషారుగా నిర్వహించారు. విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడానికి నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సహోదర భావాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహించామని తెలిపారు. ఈ రక్షాబంధన్ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆప్యాయత అనురాగాలతో రక్షాబంధన్ వేడుకలు

**కల్లూరు ఆగస్టు 09 (జనంసాక్షి)** అన్నా చెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీకగా, ఆప్యాయత, ప్రేమానురాగాలకు ఆదర్శంగా నిలిచిన రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలను మండలం లోని ప్రజలు ఆనందోత్సవాలతో, ఉల్లాసంగా శనివారం జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వివిధ రాష్ట్రాలలో సుదూర గ్రామీణ ప్రాంతాలలో స్థిరపడిన తోబుట్టువులు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు దుకాణాలలో రాఖీలు స్వీట్లు కొనుగోలు చేసి తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ అన్నా, తమ్ముళ్లకు గంధం పూసి, నుదుట కుంకుమ తిలకం బొట్టు పెట్టి, చేతికి రక్ష కట్టి జీవితాంతం తోబుట్టువులకు అండగా ఉంటూ, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని స్వీట్లు తినిపించి ఆశీర్వాదం పొందారు. కల్లూరు పట్టణంలో చిన్నారులు బొల్లం కుషిత, బొల్లం యోగిని, బోల్లం శ్రావణి,లు తమ సోదరులు బొల్లం నాగేంద్ర కుమార్, బొల్లం లక్ష్మణరావు, , అవినాష్, మల్లికార్జున్ లకు రాఖీ రక్షా లు కట్టి సీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. చిన్నారి బొల్లం చైత్ర గౌడ్ తన తమ్ముళ్లువేదాన్ష్ ,చరణ్ గణేష్ లకు రక్ష రాఖీ కట్టి సంతోషంగా తమ్ముళ్లకు స్వీట్ తినిపించింది. అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన చెల్లెళ్లు గాలిబు విజయలక్ష్మి, సమ్మెట సత్యవతి, తమ సొంత గ్రామం పుట్టినిల్లు కల్లూరు చేరుకొని సోదరులు బొల్లం రామారావు, బొల్లం శంకర్ గౌడ్ లకు హిందూ సాంప్రదాయ ప్రకారం. నుదుట కుంకుమ బొట్టు పెట్టి. రక్షాబంధన్ రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి సోదరుల ఆశీర్వాదం తీసుకున్నారు. తమ తోబుట్టువులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో









సంతోషంగా జీవించాలని అక్షింతలు వేస్తూ సోదరులు ఆశీర్వదించారు. మండల వ్యాప్తంగా పల్లెల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత కోలాహలంగా ఉల్లాసంగా ఉత్సాహభరితంగా

# ఘనంగా ఆదివాసి దినోత్సవం..

**చర్ల (జనం సాక్షి)** చర్లలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలోవారి సంస్కృతి జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ నరేందర్, ఏ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లను కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాల తో స్వాగతం పలికారు. సీఐ రాజు వర్మ అధ్యక్షతన సదస్సు జరిగింది. బారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై లు నర్సిరెడ్డి, కేశవ్ పాల్గొన్నారు. ఆదివాసీలు నృత్యాల తో సందడి చేశారు.





# తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చెన్నూరులో రైతుల రాస్తారోకో

కల్లూరు ఆగస్టు 09(జనం సాక్షి) ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకోవడం సరైనది కాదు అని, రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చెన్నూరు లో రైతన్నలు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలవలన,ఎరువుల కోసం రైతులు వారి కుటుంబ సభ్యులు క్యూలైన్లలో నిలబడి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలో ఈపరిస్తితి రావడం బాధాకరమన్నారు.



ఇప్పటికైనా మంత్రి జోక్యం చేసుకొని రైతులకు యూరియా పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. కల్లూరు మండలం లో సాగర్ ఆయకట్టు చెరువుల పరిధిలో ముమ్మరంగా వరిసాగు అయిన నేపథ్యంలో ఎరువులు సరఫరా లో కోత లేకుండా చూడాలని కోరారు, ఖమ్మం జిల్లాలో 7500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా కేవలం 4500మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించారని అన్నారు. కౌలు రైతులకు ఓటీపీ ద్వారా యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు., ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతులు రావూరి వెంకటేశ్వర రావు, ఆళ్ల శ్రీకాంత్ దంతాల లక్ష్మయ్య, నల్లమాటి రామక్రిష్ణ మాదల భద్రయ్య,గింజుపల్లి అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.